ACADEMY, COCANADA

# నెరజాణ

సంపుటము 1 | 1936 ఏప్రెల్ 1 | సంచిక 11

## దిగంబరత్వం.

బాబూ ? అమ్మగారు ఆటోపీగాడితో-అని నోరు మూసుకుంది పైటచెరుగుతో పైడమ్మ. ఏమిటే ? అంటూ తిరిగి చూసేడు సుబ్బయ్య వైసర్దుకొని. చీపురుకట్ట తలుపుకుఆనించి వయ్యారంగా నిల్చుంది పైడమ్మ. పైడి అంటారుదీన్ని అంతా వయస్సు పాతికసంవత్సరాలు, అంతే, పిల్లాజల్లా ఏమీలేదు. గొల్లకులంలో కాదు బ్రాహ్మణ కులంలో కూడా పైడికన్న అందమైన స్త్రీలేదని వాడుక, కాకినా డంతాను. కులాచారాన్ని పట్టి రవిక ఉండదు, అయినా లేకపోవటం చేతనే పైడి అందకత్తె అని వాడుక. డాక్టరుగారింట్లో నౌఖరీ పని చేస్తుంది. ఏమిటేపైడీ అంటూ కౌగలించుకుని ఓముద్దు పెట్టుకున్నాడు సుబ్బయ్యడాక్టరు. డాక్టరు మెడకు చుట్టిచేతులు, నవ్వుతూ అరబ్బరుది మెళ్లో వేసుకుంటారు, నాచేతులు చూడండి ఎంచక్క గున్నాయో అంది, అవునే, అంటూ చేతులు ముద్దాడి టోపీగాడేమిటి ? యిందాకన్నావు ? అన్నాడు.

ఆదేమిటో ? మాశూద్ర కులంలో కూడా లేదు. అంది. ఆశ్చర్యం కనపర్చుతూ.

ఏమిటే ? జరిగిన సంగతిచెప్పు-

రోజూ కమలమ్మగారితో తిరుగుతూంటాడు టోపీ పెట్టుకుని, ఆయన నిన్న నూరో ఆ మున్ని వెంటేసుకు వచ్చేడు.

ఎప్పుడు ?

నిన్న-మీరు లేరు. వాళ్ళు గదిలోకి రావటంతోటే ఏమిచేసిందనుకున్నారు ? నాకుసిగ్గేస్తుంది కూడా—అని వెనక్కి తిరిగింది.

పరవాలేదు-చెప్పు-అంటూ డాక్టరుగారు ప్రక్కకు తిప్పుకుని రెండుచేతులతో దానివళ్ళం పట్టుకుని చెప్పు అన్నాడు.

రెండో మొగాడున్నాడనేనా ఆలోచించకుండా ఆకొత్తోడ్ని గట్టిగా పట్టుకు ముద్దాడింది. టోపీగాడు సిగ్గేనా లేకుండా నవ్వుతూ చూస్తుండిపోయేడు.

ఇంతేనా ? యింకేమయినా ఉందా ?

ఆపెద్ద సోఫాలో కూర్చున్నాడు. వాడిప్రక్కను కూర్చుని, పోనిస్తురూ అంటూనవ్వి ఊరుకుంది పైడి.

చెప్పు ? చెప్పూ !!

నన్ను ఏంచేస్తున్నానని కాబోలు పిలిచి మేడగది తుకుభ్రుమని పైకిపంపింది.

నామాట వచ్చిందా ?

మీగోళమీది? దీపకింకా మీమీద ఉండంటారేటి ? అంటూ నవ్వుతూ కాలుతో తలుపు నెత్తోసి డాక్టరు ఒళ్ళో పడిపోయింది పైడి.

* * * *

హాలులో గడియారం టంగ్ టంగ్ మని నాల్గుగంటలు కొట్టింది. తూర్పువైపు కిటికీలోంచి కాస్తకాస్త రోడ్డుమీది ఎర్రబూషిది పడమరవైపునుంచి సూర్యరశ్మి పడుతోందా గదిలో. సోఫామీద వెల్లకిల పడుకుని సిగరెట్టు కాల్చుతూ పొగరింగ్సుగా ఒదుల్తుంది కమలం. ఆమెకాళ్ళవైపు కూర్చుని ఆమెచెయ్యి పట్టుకుని కూర్చున్నాడు నారాయణరావు. కమలావతికి ముప్ఫయిసంవత్సరాలు. మనిషికూడా అందమైందే. గాని అందంకోసం కొని తెచ్చుకున్న అలంకారాలు చాలా ఉన్నాయి. అందులో ముఖ్యమైనవి లోలక్కులు. ఈమె డాక్టరుగారి భార్య. సంఘసంస్కర్త్రి. రేపు నాలెక్చరుకు వస్తారా ? అంది సిగరెట్టు పారవేసి నారాయణరావు మెడకుతిన చేతులుచుట్టి.

ఏమిటి లెక్చరు ? అన్నాడు.

స్త్రీవిద్యను గురించి. అంది.

ఆమె బుగ్గలు నిమురుతూ కమలం, నీబుగ్గలు అచ్చం తామరమొగ్గలానే ఉన్నయినుమా, అంటూ ముద్దుపెట్టుకొన్నాడు. బుగ్గలే మొగ్గలా[illegible] ? అంటూ చిన్న నవ్వుతో కళ్లుమూసుకుని రావును కౌగలించుకుంది. రావుకు కమలా తలవైపునున్నా పుస్తకం తగిలింది చేతికి.

ఏమిటా పుస్తకం ?

..................

కమలా,

అబ్బ, దాని గొడవెందుకు ? ఏదో-ఇల్లా చూడండి. అంటూ రెండుచేతులు రావువీపుమీద వేసింది. రావు కిష్టంమీద పుస్తకం తీసేడు. పేరు చూసేడు. ఆశ్చర్యంతో కమలాన్ని ముద్దెట్టుకుని, నువ్వా Nudism స్టడీ చేస్తున్నావ్?

ఏం ? చెయ్యకూడదూ ?

నీకింకా తెలియదేమో నని, అంటూ ఆమె పైట పట్టుకుని లేచి నిల్చున్నాడు రావు.

ఏమిటి ? అంది కమలం పరుండే. కమలం సిల్కుచీర సోఫామీంచి క్రిందవ్రేళాడుతుంది.

ఏమిటీ బటన్సుజాకెట్టువి. రావే, కమలంలేచి జాకెట్టును ప్రక్కనున్న కుర్చీమీద వేసింది. రావు చీరతీసి సోఫామీద వేసేడు. సూర్యుడు ప్రక్కకు తప్పుకున్నాడు. కమలం తనశరీరం అద్దంలో చూసుకుంది. సిగ్గుతెచ్చుకుని రావు బాహువుల్లో పడిపోయింది.

.........................

టక్ టక్ మని చప్పుడు అయింది. బయటదీపాలు వెలుగుతూన్నాయి.

కమలా,

.........

కమలా !

ఎవరు ? అంది, రావుచేతులు ఒదిలించుకుని.

నేను-చంద్రరావు.

ఒక్కపరుగున గదిలో లైటువేసి తలుపు తీసింది.

చంద్రరావు కళ్లు జిగాల్ మన్నాయి. వాడం

తట వాడే మెట్లుమీాంచి పడ్డాడు.

*    *    *    *

తెల్లవారి పదిగంట లయింది. కమలావతి లెక్చరు క్యాన్సిలైంది. ఆసుపత్రిలో చనిపోయేడు చందిరావు. డాక్టరు గారిల్లు పోలీసు వాళ్లు ముట్టేసేరు. మర్నాడు సంగతులు పేపర్లలో వేసేరు. డాక్టరుగారి భార్యకు మూడుమాసాలు. రావుకు సంవత్సరం జెయిలు అన్నారు. బోరి తెల్లు పక్టుకిరింద. దిగంబరత్వం కిరిందాను.

—శ్రీరామా రాయ్‌వర్మ.

---

# "నేనెందుకికబ్రితకడం"

మోహానం కాలేజీలో యింటరు జూనియరు చదూతున్నాడు. క్లాసులో అల్లరిలోను, చదువులోనూ కూడా ఫస్టే. ముఖ్యంగా యింగ్లీషులోను, లెక్కల్లోను, మేస్టర్లకు పాఠంచెప్పడంఅంటే బెదురుగానే ఉండేది, అతను క్లాసులో కూర్చున్నాడంటే. ఏయేతప్రశ్నేనా వేసేడంటే లెక్చరరు గిజామని గంట తన్నుకోవలసిందే అతని Question కి ఆనరుసు చెప్పడానికి. ఆవుంగరాల జుట్టు, ఆవిశాలమైన నేత్రాలు, ఆమేలిమి బంగారుఛాయ, ఆ తెలివి తేటలకి తగ్గ అందంచూసి ఎంతో సంతోషించేవారు చూసేవాళ్ళంతా.

అతని క్లాసుమేటు కమల. యిద్దరూ ఒకటే డివిజను, ఒకటేగూరిపు (బి. పీ, సీ లెండి) యితనియింట్లోనే ఉంది కాపరం ఆసిల్లతల్లితో. తండ్రి చనిపోవటం చేత తనభర్త చిన్నప్పుడే పోవటం వల్ల చదువే శరణ్యం అని కాలేజీలో చేరింది. స్కూలుఫైనలు ప్యాసయి. అంత తెలివితేటల్లేకపోయినా మోహానంతో సమానంగా మార్కులు తెచ్చుకుంటూ ఉండేది. మోహానం తెలివిగలవాడే. కాని Lazy fellow. కమల కొంచెం Brains తక్కువైన చేడచదూతుంది. మోహానం, కమల ఇద్దరూ ఒకింట్లోనే కాపురం ఉన్నా ఆట్టే మాట్లాడుకొనేవారు కారు. మోహానం తండ్రి సబ్ మేజిస్ట్రేటు. ఆవూళ్ళో మంచిపలుకుబడి. మంచి ఛాందసుడు దైవభీతి కలవాడు. మోహానం ఒక్కడే కుమారుడు. పాపం బీదవారవటంచేత ఎక్కడో బీరకాయపీచు సంబంధం కలుపుకొని కమలతల్లి ఈయన్ని ఆశ్రయించింది. కాస్త దయగల స్వభావం కలవాడు కనక, ఓగదీ పంచపాళీ అద్దెలేకుండానే యిచ్చి యింట్లో ఉండమన్నాడు,

..........................

కిరిస్టమస్ సెలవు లొచ్చేయి. మోహానం, తండిరి, తల్లీ Zone టిక్కట్లుకొని Tour బయల్దేరేరు, మోహానాన్ని, బామ్మనియింట్లో వదిలిపెట్టి. రెండురోజుల్లో బ్రహ్మాండమైన తెలుగు టాకీ 'కృష్ణలీలలు' చక్కా వచ్చింది. 6-30 ఆటకి వెడదాం అంది బామ్మ. కమలకి కూడా వెళ్ళాలనే ఉంది. ఇదివర కెప్పుడూ మోహానంతో మాట్లాడనేనా లేదు! సాయంత్రం అయింది మోహానం అరుగుమీాద కూర్చొని పేపరు గట్టిగా చదూతున్నాడు.

కమల:—ఆ పేపరేమిటండీ.

మో:—(ఇదే ఈడువచ్చిన పరాయిపిల్లతో మాట్లాడు కొత్తఅవడంవల్ల మెల్లిగా) కృష్ణలీలలు సినీమా.